# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

**(UGC - AUTONOMOUS)**

## Report on
## Awareness Program
## World Water Day
## 22-03-2019




Principal Dr C Yuvaraj addressing the gathering

***Submitted by : Lt. N. Naveen Kumar , MITS-NCC ANO***

Today, billions of people are still living without safe water at their households, schools, workplaces, farms and factories struggling to survive and thrive.

Marginalized groups - women, children, refugees, indigenous people, disabled people and many others are often overlooked, and sometimes face discrimination, as they try to access and manage the safe water they need.

In view of "**World Water Day**" on 22-03-2019 MITS-NCC conducted an awareness session on this burning problem and possible solutions of this issue at MITS campus along with 68-Cadets. Principal Dr.C.Yuvaraj attended this program as the Chief Guest and addressed the NCC Cadets regarding the possible methods of Rain Water Harvesting and different other methods to implement in real time environment.

Dr.P.Ramesh Reddy, Alumni Coordinator directed the NCC cadets to create awareness on Water Pollution and Rain Water Harvesting. Lt.N.Naveen Kumar, the Associate NCC officer spoke about the role of NCC Cadets in creating awareness among the people in nearby Villages and Schools.

In this context, competitions in Drawing, Painting and Seminars were held. A total of 106 students participated in the program which includes NCC Cadets.

**<u>KEY FACTS that have been discussed by the NCC cadets through Seminar</u>**

• 2.1 Billion people live without safe water at home.

• One out of four primary schools has no drinking water service - with pupils using polluted water or going thirsty.

• More than 700 children under five years of age die every day from diarrheadue to unsafe water and poor sanitation.

• Globally, 80% of the people who have to use unsafe and unprotected water sources live in rural areas.

• Women and girls are responsible for water collection in eight out of ten households with water off-premises.

• Over 800 women die every day from complications in pregnancy and childbirth.

• For the 68.5 million people who have been forced to flee their homes, accessing safe water services is highly problematic.

• Around 159 million people collect their drinking water from surface water, such as ponds and streams.

• Around 4 billion people - nearly two-thirds of the world's population - experience severe water scarcity during at least one month of the year.

• 700 million people worldwide could be displaced by intense water scarcity by 2030.

# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

**(UGC - AUTONOMOUS)**

***Paper Clips:***

ఈనాడు
epaper.eenadu.net




కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్

## నీటిని సంరక్షించాలి

**కురబలకోట, న్యూస్‌టుడే:** నీరు చాలా విలువైంది. నీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ సంరక్షించాలని మిట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్ పేర్కొన్నారు. 'వరల్డ్ వాటర్ డే' సందర్భంగా శుక్రవారం కళాశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎన్‌సీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నీటి వనరుల లభ్యత రోజురోజుకు తగ్గిపోతోందన్నారు. ఇలాంటి తరుణంలో ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ కేడెట్లకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు డాక్టర్ నవీన్‌కుమార్, డాక్టర్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Date : 23/03/2019 EditionName : ANDHRA PRADESH ( CHITTOOR, THAMBALLAPALLE ) PageNo : Page 01

## భూగర్భ జలాల వృద్ధికి కృషి చేద్దాం

కురబలకోట, మార్చి 22: భూగర్భ జలాల పెంపుకు కృషిచేయాలని మిట్స్ ప్రిన్సిపాల్ యువరాజ్ తెలిపారు. అంగళ్లు మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో వరల్డ్ వాటర్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవరాసులు, మానవాళి మనుగడకు నీరే ఆధారమన్నారు. పర్యావరణ కాలుష్యం, ప్లాస్టిక్ వినియోగంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయన్నారు. భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడకముందే ప్రతి ఒక్కరూ జలసంరక్షణకు పాటు పడాలన్నారు. ముఖ్యంగా ఇంకుడు గుంతలు, చెక్‌డ్యాంలు నిర్మించాలన్నారు. కోఆర్డినేటర్ రమేష్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ యువరాజ్

ఆంధ్రజ్యోతి Sat, 23 March 2019
https://epaper.andhrajyothy.com/c/37855933

## నీటిని పొదుపుగా వాడుకోవాలి

- **వరల్డ్ వాటర్ డేలో మిట్స్ ప్రిన్సిపల్**

కురబలకోట మార్చి 22 (ప్రభ న్యూస్) మండలంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో యన్‌సిసి విభాగం వారు శుక్రవారం వరల్డ్ వాటర్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ సకల కోటి జీవవాళులకు నీరు చాలా ముఖ్యమని అన్నారు. నీరు లేనిదే భూమిపై జీవమనుగడ అసాధ్యమని అన్నారు. ప్రపంచంలో దేనినైనా తయారు చేయవచ్చుని కానీ నీటిని తయారు చేయలేమని అన్నారు. జల సంరక్షణే జన సంరక్షణ అని అన్నారు. వర్షపు నీరు ఎక్కువగా వృధా అవుతున్నదని అన్నారు. వర్షపు నీటిని వృధాగా పోకుండా ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు, ప్రాజెక్టులు నిర్మించుకొని నీటిని నిల్వ ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్యూమిని రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ పి. రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన నీరు కలుషితం అవుతున్నాయని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని అన్నారు. యన్‌సిసి ఆఫీసర్ డాక్టర్ నవీన్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని నీటిని పొదుపుగా వాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యన్‌సిసి క్యాడెట్స్‌కు చిత్రలేఖనం, సెమినార్స్ పోటీలు నిర్వహించారు.



సమావేశంలో మాట్లాడుతున్న యువరాజ్

ఆంధ్రప్రభ Sat, 23 March 2019
https://epaper.prabhanews.com/c/37844574